
# పేదల అభ్యున్నతే సీఎం కేసీఆర్ ధ్యేయం

**• కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ • దుండిగల్ మున్సిపాలిటీలో 'గృహలక్ష్మి' మంజూరీ పత్రాల అందజేత**



లబ్ధిదారులకు గృహలక్ష్మి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి



దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్,అక్టోబర్ 7 : పేదలను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్‌పల్లి మేకల వెంకటేశ్ ఫంక్షన్ హాల్‌లో గృహలక్ష్మి పథకం కింద 779 మంది లబ్ధిదారులకు, గాజులరామారం పరిధిలోని మహారాజ గార్డెన్స్‌లో 764 మందికి వేర్వేరుగా గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు గృహలక్ష్మి పథకం వరమని అన్నారు. పేదల సొంతింటి కల నేరవేర్చిన గొప్ప సీఎం కేసీఆర్ అని కొనియాడారు. గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవరగ యువజన అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కొంపల్లి, దుండిగల్ వైస్ చైర్మన్లు రత్లావత్ గంగయ్యానాయక్, తుడుం పద్మారావు, మేడ్చల్ మార్కెట్ మాజీ చైర్మన్ రవియాదవ్, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ నాగరాజు, కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మురళీయాదవ్, సత్యనారాయణ, జక్కుల శ్రీనివాస్, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**దుండిగల్‌లో పలు అభివృద్ధి పనులకు..**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా 1,5,7,10, 15, 27, 28 వార్డులతో పాటు దుండిగల్ తండా, సర్వే నంబర్ 214, గుండూరు బస్తీ, చైతన్యపురి కాలనీ, సారెగూడెం, సర్వేనంబర్ 120, సాయిపూజ కాలనీ, మల్లిఖార్జున్‌నగర్, డాక్టర్‌బస్తీ, చంద్రశేఖర్‌రెడ్డి నగర్, డి.పోచంపల్లి, బహదూర్‌పల్లి, కమ్మ సంఘం తదితర కాలనీల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రగతియాత్రలో భాగంగా రూ.2.55 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ, కమ్యూనీటిహాల్, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు.

## బెల్ట్‌షాప్‌పై పోలీసుల దాడి

జీడిమెట్ల, అక్టోబర్ 7 : రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి వెంకట్రామిరెడ్డి నగర్‌లో కడకంచి శ్రీనివాస్ బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు శనివారం రాత్రి ఎస్ఐ సతీశ్‌రెడ్డి తన సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. నిర్వా హకుడి వద 29 క్వార్టర్ల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**ఘట్‌కేసర్,అక్టోబర్7:** బతుకమ్మ పండుగ కానుకగా ప్రభుత్వం బతుకమ్మ చీరలను అందజేయడం సంతోషంగా ఉందని చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అన్నారు. బతుకమ్మ చీరలను కౌన్సిలర్లతో కలిసి ఆమె శనివారం మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు శశికళ, రవీందర్,జాంగీర్, బీఆర్ఎస్ నాయకులు ,మహిళలు పాల్గొన్నారు.అదేవిధంగా ఘట్‌కేసర్ వంతెన నిర్మాణ పనులను చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ నాయకులతో పరిశీలించారు. స్లాబ్ పనుల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

**PUBLIC NOTICE**

The General public is hereby informed that my clients Vinod Dubey, S/o Late Vishwanath Prasad Dubey, and others family members, have cancelled and revoked the unregistered GPA dated 06-03-2021 which was executed by them appointing Mr. Prabhath Shiv Kumar Pandey S/o S.B. Pandey, R/o Plot No.58, Thirumalgiri, Sec'bad, in respect of land in Sy. No.263 adm. Ac.38.30 guntas situated at Gopanpally Village, Sherilingmpally Mandal, Ranga Reddy District, by way of getting issue a Legal Notice dated 25-01-2023, since his services are found to be most unsatisfactory, adverse, causing severe damage and financial loss to my clients. Hence by virtue of cancellation of GPA, Mr.Prabhath Shiv Kumar Pandey has ceased to act as the GPA holders of my clients henceforth. Therefore, the generally public are hereby cautioned not to enter into any sort of transactions or proceedings by any person or persons except my clients in respect of said property and if so, such proceedings and transactions shall not be binding on my clients and they will be doing so on their own risk and consequences.

Sd/- **K.CHANDRA SEKHAR**
Advocate
# 11-5-600, Near Nampally Criminal Courts,
Red Hills, Nampally, Hyderabad-500004.
Cell: 9848491851
Dt: 6-10-2023

## ఉరేసుకొని బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్,అక్టోబర్ 7 : పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అనుమానాస్పద స్థితిలో బీటెక్ విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ ప్రాంతానికి చెందిన భరత్‌సింహారెడ్డి(20) మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటిలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతూ అదే ప్రాంతంలో శ్రీమహేశ్వరీ వసతిగృహంలో ఉంటున్నాడు. శనివారం కళాశాలకు వెళ్లకుండా ఒక్కడే రూంలో ఉన్నాడు. సాయంత్రం తోటి స్నేహితులు రూమ్‌కు వచ్చి చూసేసరికి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని కన్పించాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడు కొంతకాలంగా నిత్యం ఫోన్‌లో మాట్లాడేవాడని తోటి విద్యార్థులు చెబుతున్నారు.

ఫోన్‌లో ఏలాంటి ఆధారాలు లేకుండా డిలీట్ చేయడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## సిమెంట్ వినియోగంపై అవగాహన

**మేడ్చల్, అక్టోబర్ 7:** పారిశ్రామిక రంగ నిపుణుల అనుభవసారం నుంచి అందించే పరిజ్ఞానం ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామి రెడ్డి అన్నారు. కళాశాలలో శనివారం సివిల్ ఇంజినీరింగ్ విభాగం విశ్వ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు సిమెంట్ సమర్థ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చెట్టినాడ్ సిమెంట్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల అధికారి మావుల్ రావు హాజరై, విద్యార్థులకు అవగాహన కల్పించారు. చెట్టినాడ్ సంచార ప్రయోగశాల ద్వారా సంస్థకు చెందిన సాంకేతిక నిర్వహణను అధికారులు పృథ్వీ, శ్రావణ్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సివిల్ హెచ్‌వోడీ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలో మున్సిపాలిటీల అభివృద్ధి

**మేడ్చల్, అక్టోబర్ 7:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలు ఎంతో అభివృద్ధి చెందాయని మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులోని రాఘవేంద్రనగర్ కాలనీలో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ జాకట దేవరాజ్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ త్రిల్లేశ్వర్‌రావు, మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, నాయకులు ప్రవీణ్‌కుమార్, వీరభద్రారెడ్డి, సత్యపాల్‌రెడ్డి, ప్రవీణ్, సచిన్, రాజిరెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు.




**సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ వెనపికానర్సింహారెడ్డి**

## వేర్వేరు కేంద్రాల్లో ఓట్లు ఉంటే దరఖాస్తు చేసుకోండి..

మియాపూర్ , అక్టోబరు 7 : శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఈ నెల 4న ఓటరు తుది జాబితాను ప్రదర్శించిన అధికారులు...మిస్సింగ్‌లపై దృష్టి పెట్టారు. నియోజకవర్గంలోని 622 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తుది ఓటరు జాబితాను అందుబాటులో పెట్టిన అనంతరం.. ఓటర్లు ఓ సారి జాబితాను పరిశీలించుకోవాలని అభ్యర్థించారు.తుది జాబితా విడుదల ప్రకారం నియోజకవర్గంలో 6,98,097 ఓట్లు నిర్ధారణ అయిన విషయం తెలిసిందే. అయితే ఒకే కుటుంబంలోని వారి ఓట్లు వేరు వేరు పోలింగ్ స్టేషన్లలో నమోదైతే వెంటనే వాటి సవరణకు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నారు. సంఘం ఆదేశాల మేరకు ఒకే కుటుంబంలోని సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లోనే ఉండాలి. జాబితా సవరణ ప్రక్రియలో వాటిపై అభ్యంతరాలను స్వీకరించి సింహభాగం సవరించారు. అయినప్పటికీ తుది ఓటరు జాబితా ప్రకారం...ఇంకా ఒకే కుటుంబంలోని వారి ఓట్లు వేరు వేరు పోలింగ్ కేంద్రాలలో వచ్చి ఉంటే ఫాం-8 ద్వారా నియోజకవర్గం ఈఆర్‌వో, శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్‌పల్లి ఏఈఆర్‌వో కార్యాలయాలలో తక్షణమే దరఖాస్తు చేయాలని అధికారులు కోరుతున్నారు. అలా అందిన దరఖాస్తులను పునఃపరిశీలించి ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వచ్చేలా మార్పులు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈఆర్‌వో రజనీకాంత్‌రెడ్డి, ఏఈఆర్‌వోలు కోరారు.

## సర్కారు పాఠశాలలకు మహర్దశ : ప్రభుత్వ విప్



హైదర్‌నగర్‌లో పాఠశాల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

మియాపూర్ , అక్టోబరు 7 : హైదర్‌నగర్‌లో కోటి రూపాయల సీడీపీ నిధులతో మండల ప్రాథమిక పాఠశాల పునరుద్ధరణ పనులకు శనివారం ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విప్ గాంధీ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సర్కారు పాఠశాలలకు మహర్దశ పట్టిందన్నారు. మన ఊరు- మన బడి ద్వారా లక్షలాది రూపాయల నిధులు కేటాయించి నూతన భవనాల నిర్మాణం, పాతవాటి పునరుద్ధరణ, బాత్రూంలు, నీటి వసతి, డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ డివిజన్ నేతలు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



అల్లాపూర్ డివిజన్ ఫరిధిలోని వివిధ బస్తీల్లో శనివారం కార్పొరేటర్ సబీహాబేగం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పండుగలను గౌరవంగా జరుపుకునేందుకు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. **– అల్లాపూర్, అక్టోబర్ 7**

## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు



నృత్య ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

కొండాపూర్, అక్టోబర్ 7 : కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న గుజరాత్ ఉత్సవ్ మేళాలో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనల్లో శనివారం పలువురు నృత్యకారులు కూచిపూడి, భరతనాట్య నృత్యరీతులతో అలరించారు. బెంగుళూరుకు చెందిన ప్రముఖ భరతనాట్య కళాకారిణి ఆశ కుమార్.. ఆనంద నర్తన గణపతిమ్, సరోజాక్షి వర్ణం, దారిచూచు పదం అంశాలను భరతనాట్యం చేసి ప్రదర్శించగా, ప్రముఖ కూచిపూడి గురువులు అపర్ణ ధూళిపాళ్ల తన శిష్య బృందంతో కలిసి పూజ నృత్యం, వినాయక కౌతం, జతిస్వరం, కొలువై ఉన్నదే, జయ జయ దుర్గే, అలరులు కురియగా తదితర అంశాలను కూచిపూడి నృత్యరూపకం ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

## చెత్త తొలగింపు



గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ యూనిట్, వర్సిటీ శానిటేషన్ టీమ్ ఆధ్వర్యంలో శనివారం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్‌తోపాటు పరిసరాల్లో నెలకొన్న చెత్తను తొలగించారు. **– కొండాపూర్, అక్టోబర్**